తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460

ఎడిటర్ : గడ్డం నాగరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

శనివారం

24 ఫిబ్రవరి 2024

సంపుటి : 01

సంచిక :267

పేజీలు : 8

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.com

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna

## ఎమ్మెల్యే లాస్య నందిత భౌతికాయానికి కేసీఆర్ నివాళులు



**హైదరాబాద్:** కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత భౌతిక కాయానికి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నివాళులు అర్పించారు. కారానాలోని లాస్య నందిత నివాసానికి చేరుకున్న ఆయన ఆమె భౌతిక కాయంపై పుష్పగుచ్ఛం ఉంచి అంజలి ఘటించారు. అనంతరం లాస్య నందిత మాతృమూర్తి, మాజీ ఎమ్మెల్యే సాయన్న సతీమణిని, ఇతర కుటుంబసభ్యులను కేసీఆర్ పరామర్శించారు. అంతకుముందు లాస్య నందిత మరణవార్త తెలియగానే కేసీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. ఆమె మృతికి సంతాపం తెలిపారు. రోడ్డు ప్రమాదంలో లాస్య నందిత అకాల మరణం చెందడం ఎంతో బాధాకరమన్నారు. అతిపిన్న వయస్సులో ఎమ్మెల్యేగా నందిత ప్రజల మన్ననలు పొందారని చెప్పారు. కష్టకాలంలో వారి కుటుంబానికి బీఆర్ఎస్ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే కుటుంబ సభ్యులకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కాగా, శుక్రవారం తెల్లవారుజామున పటాన్‌చెరు సమీపంలో ఓఆర్ఆర్‌పై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఎమ్మెల్యే లాస్య నందిత మృతిచెందారు. ఆమె ప్రయాణిస్తున్న కారు అదుపుతప్పి రెయిలింగ్‌ను ఢీకొట్టడంతో అక్కడికక్కడే మరణించారు. ఈ ప్రమాదంలో కారు

-మిగతా 2 లో

## కేంద్రం మేడారం జాతరపై వివక్ష చూపడం సరికాదు



- వన దేవతలను దర్శించుకున్న రేవంత్ రెడ్డి
- వనదేవతలను దర్శించుకోలేదు కాబట్టే కేసీఆర్ ఓడిపోయారు
- సీఎం రేవంత్ రెడ్డి

**మేడారం** మేడారం సమ్మక్క సారక్క జాతర సాక్షిగా సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. ఇప్పటికే రెండు పథకాలను అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం.. ఇప్పుడు మరో రెండు పథకాలను ప్రారంభించనుంది. ఈ మేరకు.. రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. 500 కే గ్యాస్ సిలిండర్‌తో పాటు ప్రతి ఇంటికి 200 యూనిట్ల కరెంట్ ఉచితం పథకాలను ఫిబ్రవరి 27 నుంచి అమలు చేయనున్నట్టు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఈ పథకాలు అమలు చేసేందుకు ప్రియాంక గాంధీ వస్తారని తెలిపారు. మేడారం సమ్మక్క సారక్కను దర్శించుకున్న సీఎం రేవంత్ రెడ్డి.. ఈ మేరకు ప్రకటన చేశారు. బేగంపేట్ నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో సీఎం రేవంత్ రెడ్డి మేడారం చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు జాతర నిర్వాహకులు, మంత్రి సీతక్క ఘన స్వాగతం పలికారు. వన దేవతలను దర్శించుకున్న రేవంత్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని వన దేవతలను వేడుకున్నట్టు తెలిపారు. ములుగు జిల్లాతో పాటు మంత్రి సీతక్కతో కూడా తనకు ప్రత్యేక అనుబంధం ఉందని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.తన రాజకీయ ప్రస్థానంలో ముఖ్యమైన కార్యక్రమాలన్నింటినీ ములుగు నుంచే ప్రారంభించానని సీఎం గుర్తు చేశారు.అయితే.. గతంలో సీఎంగా ఉన్న కేసీఆర్.. వనదేవతలను దర్శించుకోలేదు కాబట్టే ఓడిపోయారంటూ రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మేడారం జాతరకు కోటిన్నరకుపైగా భక్తులు వస్తే దీన్ని జాతీయ పండుగగా మార్చాలని కేంద్రాన్ని కోరినట్టుగా తెలిపారు.కానీ మోదీ సర్కార్ పట్టించుకోలేదని అసహనం వ్యక్తం చేశారు. దక్షిణాది కుంభమేళాకు కేంద్రం ఇచ్చేది

-మిగతా 2 లో

## ఆ అధికారం కోర్టుకు లేదు



**ఢిల్లీ** రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే సంక్షేమ పథకాల అమలుపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. కమ్యూనిటీ కిచెన్ల ఏర్పాటుపై ఓ పథకాన్ని రూపొందించాలని కోరుతూ దాఖలైన పిల్‌పై న్యాయమూర్తులు జస్టిస్ బేలా ఎం త్రివేది, జస్టిస్ పంకజ్ మిథాల్‌లతో కూడిన ధర్మాసనం శుక్రవారం విచారించింది. జాతీయ ఆహార భద్రతా చట్టం, ఇతర సంక్షేమ పథకాలను కేంద్రం, రాష్ట్రాలు అమలు చేస్తున్నాయని చెప్పిన ధర్మాసనం.. కమ్యూనిటీ కిచెన్లు ఏర్పాటు చేయడానికి ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేమని స్పష్టం చేసింది. ప్రభుత్వ విధానపర నిర్ణయాలను పరిశీలించడంలో న్యాయ పరిధి చాలా పరిమితంగా ఉంది. ఏదైనా పథకం బాగుంది, బాగోలేదు అని చెప్పే అధికారం కోర్టుకు లేదు. ప్రభుత్వం

-మిగతా 2 లో

## చంద్రబాబు వల్లే రాజకీయాలు భ్రష్టు పట్టాయి

- పేదలకోసమే పనిచేస్తున్న ప్రభుత్వంపై కేసుల పేరుతో అడ్డుకుంటున్నారు
- వంద సినిమాల్లో ఉండే విలన్ల దుర్మార్గం కంటే ఆయన దుర్మార్గమే ఎక్కువ



**అమరావతి** ఏపీ సీఎం వైఎస్ జగన్ ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడుపై విరుచుకుపడ్డారు. పేదలకోసమే పనిచేస్తున్న ప్రభుత్వంపై కేసుల పేరుతో అడ్డుకుంటున్నాడని ఆరోపించారు. ప్రకాశం జిల్లా ఒంగోలు ఎన్.అగ్రహారంలో నిర్వహించిన పేదలకు ఇళ్ల పట్టాల పంపిణీలో ఆయన పాల్గొని ప్రసంగించారు. బాబు వల్లే ఏపీలో రాజకీయాలు భ్రష్టు పట్టాయని ధ్వజమెత్తారు. వంద సినిమాల్లో ఉండే విలన్ల దుర్మార్గం కంటే ఆయన దుర్మార్గమే ఎక్కువని విమర్శించారు. కుప్పం నియోజకవర్గంలో చంద్రబాబుకు బైబై చెబుతున్నారని, ఈ సారి కుప్పంలో ఓటమి తప్పదని జోస్యం చెప్పారు. తాను దళారులను, బ్రోకర్లను నేను నమ్ముకోలేదని, ప్రజలే తనకు దేవుళ్లని అన్నారు. టీడీపీ పాలన పేదలకు సెంట్ స్థలం కూడా ఇవ్వలేకపోయారని పేర్కొన్నారు. పేదల కోసం పెత్తందారులపై అనేక పోరాటాలు చేశామని, ఇంటింటికీ

-మిగతా 2 లో

## డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే ప్రమాదం



- సంగారెడ్డి ఏఎస్పీ వెల్లడి

**సంగారెడ్డి :** కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే లాస్య నందిత శుక్రవారం ఉదయం రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. పటాన్‌చెరు పోలీసు స్టేషన్ పరిధిలోని సుల్తాన్‌పూర్ వద్ద ఔటర్ రింగ్ రోడ్డుపై లాస్య నందిత కారు ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాద ఘటనపై సంగారెడ్డి జిల్లా అడిషనల్ ఎస్పీ సంజీవరావు

-మిగతా 2 లో

## సక్సెస్‌ఫుల్‌గా పనిచేస్తున్న ఆదిత్య-ఎల్1



- ట్విట్టర్‌లో వెల్లడించిన ఇస్రో

**న్యూఢిల్లీ :** ఆదిత్య-ఎల్1 ఉపగ్రహంలోని 'ప్లాస్మా ఎనలైజర్ ప్యాకేజీ ఫర్ ఆదిత్య (పాపా)' పేలోడ్ విజయవంతంగా పనిచేస్తున్నదని ఇస్రో తెలిపింది. దీని అధునాతన సెన్సార్లు ఈ ఏడాది ఫిబ్రవరి 10, 11 తేదీల్లో సంభవించిన పరిణామాలతోపాటు కరోనల్ మాస్ ఎజెక్షన్‌ల ప్రభావాన్ని గుర్తించినట్లు ఇస్రో ట్విట్టర్‌లో వెల్లడించింది. పాపాలో రెండు సెన్సార్లు ఏర్పాటుచేశారు. అందులో ఎలక్ట్రాన్‌లను కొలవడానికి 'సోలార్ విండ్ ఎలక్ట్రాన్ ఎనర్జీ ప్రోబ్, అయాన్‌లను కొలవడానికి 'సోలార్ విండ్ అయాన్ కంపోజిషన్ ఎనలైజర్ ఉన్నాయి. రెండు సెన్సార్లు సౌర

-మిగతా 2 లో

## ఎమ్మెల్యే మరణం పట్ల సీఎం రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి



**హైదరాబాద్:** కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత అకాలమరణం తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. నందిత తండ్రి స్వర్గీయ సాయన్నతో తనకు సన్నిహిత సంబంధం ఉండేదని గుర్తుచేసుకున్నారు. ఆయన గత ఏడాది ఇదే నెలలో స్వర్గస్తులవడం, ఇదే నెలలో నందిత కూడా ఆకస్మికంగా మరణం చెందడం అత్యంత విషాదకరమని సామాజిక మాధ్యమం ఎక్స్ (ట్విట్టర్) వేదికగా తెలిపారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆమె ఆత్మకు శాంతిచేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. 'కంటోన్మెంట్ శాసన సభ్యురాలు లాస్య నందిత అకాలమరణం నన్ను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. నందిత తండ్రి స్వర్గీయ సాయన్న గారితో నాకు సన్నిహిత సంబంధం ఉండేది. ఆయన గత ఏడాది ఇదే నెలలో స్వర్గస్తులవడం.. ఇదే నెలలో నందిత కూడా ఆకస్మికంగా మరణం చెందడం అత్యంత విషాదకరం. వారి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి తెలుపుతూ.. ఆమె ఆత్మకు శాంతిచేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాను.' అని సీఎం రేవంత్ రెడ్డి ట్వీట్ చేశారు. లాస్య నందిత మృతిపట్ల మంత్రులు భట్టి విక్రమార్క, ఉత్తమ్

-మిగతా 2 లో

## కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేది లేదు చచ్చేది



**మంచిర్యాల** వచ్చే పార్లమెంట్ ఎన్నికలు దేశ భవిష్యత్తుకు సంబంధించినవని.. మోదీతోనే దేశ భవిష్యత్తు భద్రంగా ఉంటుందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. దేశంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేది లేదు చచ్చేది లేదన్నారు. రాహుల్ గాంధీ నాయకత్వాన్ని కాంగ్రెస్ నాయకులే వద్దంటున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ దేశాన్ని ఏలి రూ.12 లక్షల కోట్ల ప్రజాధనాన్ని కాజేసిందని ఆరోపించారు. దేశంలో సకల సమస్యలకు కాంగ్రెస్ కారణమన్నారు. ఆర్టికల్ 370 ని రద్దుతో కశ్మీర్‌లో జాతీయ జెండా రెపరెపలాడుతోందన్నారు. 500 ఏళ్ల క్రితం నాటి అయోధ్య సమస్యను కేంద్ర ప్రభుత్వం

-మిగతా 2 లో

## మతిస్థిమితం కోల్పోయిన రాహుల్ గాంధీ



- వారణాసిలో కాంగ్రెస్ నేతపై మోదీ ఫైర్

**వారణాసి** వారణాసిలో కొందరు యువకులు తప్పతాగి రోడ్లపై పడిఉండటం చూశానని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై ప్రధాని నరేంద్ర మోదీ విరుచుకుపడ్డారు. ప్రధాని శుక్రవారం తన లోక్‌సభ నియోజకవర్గంలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ రాహుల్ వ్యాఖ్యలను తప్పుపట్టారు. మతిస్థిమితం కోల్పోయిన వారు కాశీలోని పిల్లలను తాగుబోతులని అంటున్నారని రాహుల్ పేరు ప్రస్తావించకుండా ప్రధాని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ యువరాజు వారణాసి ప్రజలను వారి సొంత గడ్డపైనే అవమానించారని దుయ్యబట్టారు. రెండు దశాబ్దాలుగా మోదీని ద్వేషించిన వారు ఇప్పుడు యూపీ యువతపై తమ ద్వేషాన్ని వెళ్లగక్కుతున్నారని ఆరోపించారు. యూపీ యువతను విపక్ష ఇండియా కూటమి అవమానించిన

-మిగతా 2 లో

## కేంద్రం మేడారం జాతరపై వివక్ష చూపడం సరికాదు



-మెదటి తరువాయి
రూ. 3 కోట్ల రూపాయలేనా అని ప్రశ్నించారు."హాత్ సే హాత్" జోడో యాత్రను కూడా ములుగు జిల్లా నుంచే ప్రారంభించామన్న రేవంత్ రెడ్డి.. యాత్రలో మాట ఇచ్చిన మేరకు మేడారం జాతర ఏర్పాట్లకు ప్రభుత్వం నుంచి రూ.110 కోట్లు మంజూరు చేశామని తెలిపారు. పాలకులు ప్రజలను పీడించినప్పుడు ఎవరో ఒకరు వారికి ఎదురొడ్డి నిలబడతారని పేర్కొన్నారు.సమ్మక్క, సారక్క జాతరను జాతీయ పండుగగా ప్రకటించడం సాధ్యం కాదని కిషన్ రెడ్డి చెప్పినట్లుగా విన్నానని.. అలా అయితే కుంభమేళాను కేంద్రం జాతీయ పండుగగా నిర్వహిస్తుంది కదా అని ప్రశ్నించారు. మేడారం జాతరపై కేంద్రం వివక్ష చూపడం సరికాదన్నారు.

## చంద్రబాబు వల్లే రాజకీయాలు భ్రష్టు పట్టాయి



-మెదటి తరువాయి
తలుపు తట్టి ప్రజలకు సేవలు అందిస్తున్నామని వెల్లడించారు. 58 నెలల పాలనలో మొత్తంగా విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చామని వివరించారు. రాబోయే ఎన్నికలకు వైసీపీ సిద్ధం అంటుంటే చంద్రబాబు సతీమణి సిద్ధంగా లేమని అంటున్నారని విమర్శించారు.

## మతిస్థిమితం కోల్పోయిన రాహుల్ గాంధీ

-మెదటి తరువాయి
తీరును తానెన్నడూ మరిచిపోనని అన్నారు. కాశీ, అయోధ్య కొత్త రూపు సంతరించుకోవడం ఇండియా కూటమి నేతల అసహనానికి మరో కారణమని చెప్పారు. కుటుంబవాదం, అవినీతి, బుజ్జగింపుధోరణుల కారణంగా యూపీ దశాబ్ధాలుగా అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు. ఎన్నికలు జరిగిన ప్రతి సారీ విపక్ష పార్టీలు జట్టు కట్టి ఆపై ఫలితాలు నిరాశాజనకంగా రావడంతో తమలో తాము కలహించుకుంటాయని మోదీ ఎద్దేవా చేశారు. రానున్న లోక్‌సభ ఎన్నికల్లో దేశమంతటా మోదీ గ్యారంటీకి అనుకూలంగా ఉన్నాయని అన్నారు. యూపీలోని అన్ని సీట్లనూ ఎన్డీయే కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు.

## కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేది లేదు చచ్చేది

-మెదటి తరువాయి



శాంతి యుతంగా పరిష్కరించి, రామ మందిరాన్ని నిర్మించిందని తెలిపారు. 370 పార్లమెంటు స్థానాలు బీజేపీకి రాబోతున్నాయని ధీమా వ్యక్తం చేశారు. అందులో పెద్దపల్లి పార్లమెంటు నియోజకవర్గం కూడా ఉండాలన్నారు. పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ అనేక అవినీతి అక్రమాలకు పాల్పడిందని విమర్శించారు.

## ఎమ్మెల్యే లాస్య నందిత భౌతికాయానికి కేసీఆర్ నివాళులు

-మెదటి తరువాయి డ్రైవర్ తీవ్రంగా గాయపడ్డారు. లాస్య నందిత తండ్రి, మాజీ ఎమ్మెల్యే సాయన్న గతేడాది ఇదే నెలలో అనారోగ్యంతో మరణించారు. దాంతో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో నందితకు కేసీఆర్ కంటోన్మెంట్ సీటు ఇచ్చారు. ఆమె బీజేపీ అభ్యర్థిపై గెలుపొందారు.

## కాస్త మా గ్రామం వైపు చూడండి

- రహదారులు వచ్చాయని ప్రకటన చేస్తున్నారు కానీ రహదార్లులు మాత్రం లేవు
- సొంత ఖర్చులతో రోడ్డు వేసుకుంటున్న సుందరయ్య నగరం గిరిజన వాసులు

పినపాక/తరంగాలు



పినపాక మండలం జానంపేట గ్రామపంచాయతీ పరిధిలోని సుందరయ్య నగరం గిరిజన గ్రామంలో సుమారు 70 కుటుంబాల వారు గత 30 ఏళ్లుగా ఎటువంటి రోడ్డు సౌకర్యం లేకుండా జీవిస్తున్నట్లు గ్రామ పెద్ద మడివి రమేష్ తెలిపారు. ప్రభుత్వాలు మారిన తమ గ్రామ అభివృద్ధికి నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమ గ్రామాన్ని పట్టించుకున్న నాథుడే కరువయ్యారని ఆరోపించారు. తమ గ్రామం లో గిరిజనులు జీవిస్తున్నప్పటికీ ఐటిడిఎ అధికారులు కానీ ఓట్లు వేసి గెలిపించిన ప్రభుత్వాలు గాని తమ గ్రామానికి నిధులు కేటాయించలేదన్నారు. తమ గ్రామాన్ని అభివృద్ధి పరచడంలో వివక్షత చూపించారని అన్నారుఎం ఎన్నిసార్లు సంబంధిత అధికారులకు మొరపెట్టుకున్నప్పటికీ తమ గోడు వినిపించుకునే నాథుడు కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్లు నిధులు మంజూరు చేసామని చెపుతున్నారు కానీ రోడ్డు వేయకుండా ఆ నిధులు ఏమయ్యాయో ప్రశ్నార్థకంగా ఉందని ఆరోపించారు. ఎవరో వస్తారు అభివృద్ధి చేస్తారని ఎదురు చూడకుండా రోడ్లు తమ సొంత ఖర్చులతో ఇంటింటికి డబ్బులు వసూలు చేసి తమ గ్రామానికి రోడ్డు వేసుకుంటున్నట్లు మడివి రమేష్ తెలిపారు. వెయ్యని రోడ్లకు కూడా బిల్లు చేసుకుంటున్నా ప్రస్తుత సమాజంలో తమ గ్రామాన్ని పంచాయతీ గాని ,మండల అధికారులు కానీ జిల్లా అధికారులు కానీ పట్టించుకునే వారు లేకపోవడంతో తమ గ్రామ అభివృద్ధి అగమ్య గోచరంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమ గ్రామ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సుందర నగరం గ్రామస్తులు కుంజా ఆదయ్య, సొడి గంగయ్య, మడివి దెవయ్య, కుర్సం లక్ష్మయ్య, సోడి రామయ్య,

## ఎమ్మెల్యే మరణం పట్ల సీఎం రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి

-మెదటి తరువాయి



కుమార్ రెడ్డి, శ్రీధర్‌బాబు, జూపల్లి కృష్ణారావు సంతాపం తెలిపారు. చిన్న వయస్సులో లాస్య నందిత అకాల మరణం బాధాకరమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. నందిత అకాల మరణం బాధాకరమని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. యువ ఎమ్మెల్యే ఆకస్మిక మరణం కలచివేసిందని మంత్రి ఉత్తమ్ అన్నారు.

## సక్సెస్‌ఫుల్‌గా పనిచేస్తున్న ఆదిత్య-ఎల్1

-మెదటి తరువాయి



వస్తున్నాయో గుర్తించగలుగుతాయి. ఈ సెన్సార్లు డిసెంబర్ 12 నుంచి పనిలో ఉన్నట్లు ఇస్రో తెలిపింది. ఊహించిన విధంగా ప్రోటాన్లు, ఆల్ఫా కణాల కదలికను గుర్తించేలా ఒక స్పెక్ట్రాను రికార్డ్ చేసింది. జనవరి 6న ఆదిత్య-ఎల్1 హాలో ఆర్బిట్ ఇన్సర్షన్ సమయంలో తాత్కాలికంగా పేలోడ్ ఓరియంటేషన్ మారినప్పుడు స్పెక్ట్రాలో కొంత డిప్ కనిపించినట్లు వెల్లడించింది. శాటిలైట్స్ ద్వారా డిసెంబర్ 15న వచ్చిన డేటాను ఇస్రో విశ్లేషించింది. ఆదిత్య ఎల్1లోని సెన్సార్లు పాయింట్ వద్ద సౌరగాలి మార్పులకు అనుగుణంగా కణాల స్థానాల్లో మార్పులు గమనించినట్లు చెప్పింది. ఫిబ్రవరి 10, 11న కూడా సౌరగాలిలో స్వల్ప వ్యత్యాసాలు ఏర్పడినట్లు గుర్తించింది.

## డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే ప్రమాదం

-మెదటి తరువాయి
మీడియాకు వివరాలు వెల్లడించారు. ప్రమాదం జరిగిన సమయంలో కారులో లాస్య నందితతో పాటు ఆమె పీఏ ఆకాశ్(24) ఉన్నాడు. సదాశివపేటలోని దర్గాకు వెళ్లేందుకు ఎమ్మెల్యే లాస్య నందిత తన ఇంటి నుంచి శుక్రవారం తెల్లవారుజామున బయల్దేరారు. తెల్లవారుజామున 4:58 గంటల సమయంలో శామీర్‌పేట టోల్ ప్లాజా వద్ద ఔటర్ రింగ్ రోడ్డుపైకి ప్రవేశించారు. సుల్తాన్‌పూర్ ఎగ్జిట్ సమీపంలో ఉదయం 5:30 గంటల సమయంలో ముందు వెళ్తున్న వాహనాన్ని ఎమ్మెల్యే కారు ఢీకొట్టింది. దీంతో కారు అదుపుతప్పి రెయిలింగ్‌ను ఢీకొట్టింది. ప్రమాదం జరిగిన సమయంలో లాస్య నందిత బతికే ఉన్నారు. ఆస్పత్రికి తరలిస్తుండగా ప్రాణాలు కోల్పోయారు. పీఏ ఆకాశ్ ఎడమకాలు విరిగిపోయింది. అతను శ్రీకర ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారని ఏఎస్పీ సంజీవ రావు తెలిపారు. ఇది రోడ్డు ప్రమాదమే అని పోలీసులు తేల్చారు.

## ఆ అధికారం కోర్టుకు లేదు

-మెదటి తరువాయి
తీసుకొచ్చిన పాలసీ కచ్చితత్వం, అనుకూలత, సముచితతను పరిశీలించలేం. అదే విధంగా.. నిర్దిష్ట విధానాన్ని లేదా పథకాన్ని అమలు చేయాలని రాష్ట్రాలను ఆదేశించలేం. ఎన్ఎఫ్ఎస్ఐ లక్ష్యాన్ని సాధించడానికి కమ్యూనిటీ కిచెన్‌ల ఏర్పాటు అనే భావన రాష్ట్రాల ముందు ఉన్న ఉత్తమమైన మార్గమా.. అనే విషయాన్ని కూడా పరిశీలించలేం. బదులుగా వేరే సంక్షేమ పథకాలు అమలు చేయాలనే సూచనలు ఇస్తాం" అని కోర్టు వ్యాఖ్యానించింది. ఆకలి, పోషకాహార లోపాన్ని ఎదుర్కోవడానికి కమ్యూనిటీ కిచెన్‌లు ఏర్పాటు చేసేలా అన్ని రాష్ట్రాలకు, కేంద్రపాలిత ప్రాంతాలకు ఆదేశించాలని కోరుతూ సామాజిక కార్యకర్తలు అనున్ ధావన్, ఇషాన్ సింగ్, కునాజన్ సింగ్ పిటిషన్ దాఖలు చేశారు. ఆకలి, పోషకాహార లోపం కారణంగా ప్రతిరోజు 5 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న చాలా మంది పిల్లలు మరణిస్తున్నారని, ఈ పరిస్థితి పిల్లల జీవించే హక్కుతో సహా వివిధ ప్రాథమిక హక్కులను ఉల్లంఘిస్తోందని పిటిషనర్లు వాదించారు.

## ఢిల్లీలో రైతులపై కాల్పులను నిరసిస్తూ కేంద్ర ప్రభుత్వంపై నిరసన

- రైతులపై మోడీ ప్రభుత్వ కాల్పులను ఖండించండి...
- అఖిల భారత రైతు కూలి సంఘం ఏఐకేఎంఎస్ మండల అధ్యక్షులుబట్టు నాగేశ్వరరావు

తరంగాలు/కేసముద్రం/
పంజాబ్, హర్యానా బార్డర్లో బటిండా జిల్లా ఖనౌరి వద్ద శాంతి యుతంగా నిరసన తెలియజేస్తున్న రైతాంగం పై బిజెపి నాయకత్వంలో కేంద్రం, హర్యానా రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు పోలీసులు రైతులపై రబ్బర్ బుల్లెట్లతో, టియర్ గ్యాస్ గోళాలతో విచ్చలవిడిగా జరిపిన కాల్పులతో అనేకమంది రైతులు గాయపడ్డారు. శుభకరన్ సింగ్య అనే యువరైతు మరణించాడు. పోలీసుల పాషనికచర్యను నిరసిస్తూ సంయుక్త కిసాన్ మోర్చా ఎస్. కె ఎం జాతీయ కార్యవర్గం ఇచ్చిన పిలుపుమేరకు దేశవ్యాప్తంగా జరుగుతున్ననిరసన కార్యక్రమంలో భాగంగా శు



క్రవారం ఎఐకేఎంఎస్ ఆధ్వర్యంలో కేసముద్రం లో కేంద్ర ప్రభుత్వ పైనిరసన తెలియజేయడం జరిగింది. ఈ నిరసన కార్యక్రమాన్ని ఉ ద్దేశించి ఏఐకేఎంఎస్ మండల అధ్యక్షులు బట్టు నాగేశ్వరరావు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం రైతులపై కాల్పులు జరిపడం ద్వారా తన క్రూర స్వభావాన్ని బయటపెట్టుకుండని. అన్నారు. రెండు సంవత్సరాల క్రితమే రైతుల డిమాండ్లను పరిష్కరిస్తారని వ్రాత పూర్వకంగా హామీ ఇచ్చిఅమలుపరచకుండా తిరిగి చర్చల పేరుతో మభ్యపెడుతుందని, ఇచ్చిన హామీలను అమలు నేయాలని ఉద్యమిస్తున్న రైతాంగం పై దాడుల ద్వారా అణిచివేయాలని చూస్తుందని మండిపడ్డారు. ఇప్పటికైనా రైతాంగ డిమాండ్లపై కేంద్రం ఇచ్చిన రాతపూర్వ హామీని అమలు చేయాలని రైతాంగం పై దాడులు,మారణకాండను ఆపు చేయాలని, ఖచౌరి కాల్పులకు బాధ్యులైన పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హమాలి యూనియన్ కార్యదర్శి బండి రాజు, ఉపాధ్యక్షులు జిలకర బాబు, నూకల లింగస్వామి, పబ్బతి సాగర్, బట్టు మధు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించాలి


- జిల్లా ఇంటర్మీడియట్ చీఫ్ రవిబాబు




తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో : ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యా శాఖ అధికారి రవిబాబు చీఫ్ సూపెరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులకు సూచించారు. ఈ నెల 28 నుండి మార్చి 19 వరకు ఉదయం 9 గంటల నుండి మధ్యాన్నం 12 గంటల వరకు కొనసాగనున్న ఇంటర్మీడియట్ ప్రధమ, ద్వితీయ పరీక్షల నిర్వహణపై శుక్రవారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలోఅధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విధులు కేటాయించిన అధికారులు వెంటనే ఆయా పరీక్షా కంద్రాలను సందర్శించి ఫర్నీచర్, విద్యుత్, మంచినీరు, వెలుతురు వంటి మౌలిక సదుపాయాలును పరిశీలించి ఏమైనా లోటుపాట్లు ఉంటె తెలిపితే తగు చర్యలు తీసుకుంటామన్నారు. విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకునే విధంగా ఆర్టీసీ బస్సులు నడిపేలా చర్యలు తీసుకోవడంతో పాటు పరీక్షా కేంద్రాలవద్ద ప్రథమ చికిత్స ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. జిల్లాలో ప్రథమ,ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 36578 మంది పరీక్షలు వ్రాయనున్నారని, ఇందుకోసం 70 కేంద్రాలలో పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. సి.సి.కేమేరా నిఘాలో పరీక్షలు కొనసాగుతాయని, ఎటువంటి మాల్ ప్రాక్టీస్, దుర్వినియోగా లకు అవకాశం ఇవ్వకుండా పరీక్షలు సజావుగా నిర్వహించాలన్నారు. అధికారులకు ఇచ్చిన బుక్ లెట్ లోని మార్గదర్శకాలను ఖచితంగా పాటిస్తూ విద్యార్థులకు నిర్ధారిత సమయంలో ప్రశ్నా పత్రాలు, జవాబు పత్రాలు అందించాలని, వాటిపై విద్యార్థులు హాల్ టికెట్ సరిగ్గా వేసేలా ఇన్విజిలేటర్ సంతకం చేసేలా చూడాలన్నారు. విద్యార్థులు గంట ముందే పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా చూడాలని, ఉదయం 9.00 గంటల తరువాత పరీక్షా కేంద్రానికి అనుమతించారాదని స్పష్టం చేశారు. స్మార్ట్ ఫోన్లు, మొబైల్స్, స్మార్ట్ వాచీలు తదితర ఎలక్ట్రానిక్ గాడ్జెస్ పరీక్షా కేంద్రాలలో అనుమతించబడవని అన్నారు. సిట్టింగ్, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తాయ న్నారు. జవాబుపత్రాలను క్లోస్డ్ కంటైనెర్ లో తరలించేలా చూడాలని తపాలా శాఖకు సూచించారు. పరీక్షా కేంద్రాలకు సమీపంలో జిరాక్స్ కేంద్రాలను మూసివేయాలని, 144 సెక్షన్ అమలు చేయాలనీ రెవెన్యూ, పోలీస్ అధికారులను సూచించారు. ఈ సమావేశంలో హైపవర్ కమిటీ డాక్టర్ కి. శ్రీనివాసరావు, మెంబెర్స్ వెంకటేశ్వరరావు, సింహాచలం, వీరభద్రం చీఫ్ సూపెరింటెండెంట్లు, శాఖాపర అధికారులు తదితరులు పాల్గొన్నారు

## నేడు పాలేరు నియోజకవర్గంలో పొంగులేటి ప్రసాద్ రెడ్డి పర్యటన

తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం పాలేరు :



కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి పాలేరు నియోజకవర్గంలో శనివారం పర్యటించనున్నారు. ఈ మేరకు పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి శు క్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. పర్యటనలో భాగంగా నియోజకవర్గంలోని ఖమ్మం రూరల్, తిరుమలాయపాలెం, కూసుమంచి, నేలకొండపల్లి మండలాల్లో జరిగే పలు వివాహాది శు భకార్యక్రమాలు, దైవ వేడుకల్లో పాల్గొంటారని తెలిపారు. కావున నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులందరూ అధిక సంఖ్యలో హాజరై ప్రసాద్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని దయాకర్ రెడ్డి కోరారు.

## అమ్మవార్లను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే చల్లా దంపతులు..







తరంగాలు/పరకాల :హనుమకొండ జిల్లా పరకాల నియోజకవర్గం ఆత్మకూరు మండలం అగ్రంపాడ్ గ్రామంలోని శ్రీ సమ్మక్క - సారక్క అమ్మవార్లను పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి - జ్యోతి దంపతులు కుటుంబ సమేతంగా దర్శించుకొన్నారు.ఈ సందర్భంగా అమ్మవార్లకు పట్టువస్త్రాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.అనంతరం వారు మాట్లాడుతూ.. నియోజకవర్గ ప్రజలకు అమ్మవార్ల ఆశీర్వాదం ఎల్లప్పుడూ ఉండాలని కోరుకోవడం జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా వారి వెంట ప్రజాప్రతినిధులు, నాయకులు ,కార్యకర్తలు తదితరులు ఉన్నారు

## 20 క్వింటాళ్ల బియ్యం అక్రమ నిల్వ చేసిన నిందితుడు అరెస్ట్


- చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు జిల్లా యస్.పి చందనా దీప్తి ఐపియస్

తరంగాలు మిర్యాలగూడ ప్రతినిధి



ప్రజా సంక్షేమం దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం పేదలకు అందిస్తున్న పి.డి.ఎస్ బియ్యం అక్రమ రవాణా చేస్తూ పేద ప్రజలకు అందకుండా పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ శు క్రవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. ఈ రోజు జిల్లా యస్.పి ఆదేశాల మేరకు నమ్మదగిన సమాచారం మేరకు నల్గొండ జిల్లా టాస్క్ ఫోర్స్ టీం నార్కట్ పల్లి పోలీస్ స్టేషన్ సిబ్బంది సమన్వయంతో నార్కట్ పల్లి పరిధిలో గల ధనలక్ష్మి రైస్ మిల్ ఎదురుగా దోసపాటి వేణు తండ్రి నర్సయ్య నార్కట్ పల్లి కి చెందిన ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన 43 బస్తల్లో 20 కింటాల్ పీడీఎస్ బియ్యం ను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేయడం జరిగింది తెలిపారు. ఈ సందర్భంగా యస్.పి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వివిధ రకాల చట్టవ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలైన గంజా,జూదం బెట్టింగ్,అక్రమ పీడీఎస్ రైస్ రవాణా, లాంటి వాటిని అరికట్టేందుకు నిరంతరం నిఘా పెడుతూ స్పెషల్ డ్రైవ్ లు చేస్తూ విస్తృత స్థాయిలో దాడులు నిర్వహిస్తున్నామని అన్నారు. పేద ప్రజల సంక్షేమం దృష్ట్యా ప్రభుత్వం అందిస్తున్న పథకాలను పక్కదారి పట్టించిన, ప్రజల ఆహార భద్రతకు భంగం కలిగిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.ఈ లాంటి నేరాలు అలవాటుగా చేస్తున్న వారి పై పిడిఆక్ట్ చట్టం నమోదు చేస్తామని అన్నారు.అక్రమ వ్యాపారాలకు అడ్డుకట్ట వేయడం కోసం నిరంతరం స్పెషల్ డ్రైవ్ లు నిర్వహిస్తమని అన్నారు.

## మా రూటే సెప రేటు పని జరుగుతున్న ప్రదేశం లో అధికారులు పర్యవేక్షణ శూన్యం



పినపాక/తరంగాలు
మణుగూరు అంబేద్కర్ సెంటర్ నుండి ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు వరకు ఆర్ అండ్ బి చేపట్టిన సైడ్ వాల్ నిర్మాణంలో అధికారులు వింత పోకడలు అనుసరిస్తున్నారని, మణుగూరుకు చెందిన సామాజిక కార్యకర్త కర్నె రవి ఆరోపించారు. శుక్రవారం ఆయన సైడ్ వాల్ నిర్మాణ పనులను పరిశీలించారు. ఆర్ అండ్ బి అధికారులు, కోర్టు స్థలం వద్దకు రాగానే అష్ట వంకర్లు తిరిగి సైడ్ డ్రైనేజీ నాణ్యత లేకుండా ఇష్టంవచ్చినట్టు , సైడ్ వాళ్ళను పక్కకు మళ్లిస్తూ ఎవరి మెప్పు కోసం ఈ విధంగా వ్యవహరిస్తున్నారన్నారు. అందరిదీ ఒక రూటు, మా రూటే సెప రేటు అన్న విధంగా మణుగూరు ఆర్ అండ్ బి అధికారుల తీరు ఉందని, దీనిపై ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి సైడ్ వాల్ నిర్మాణాన్ని పారదర్శకంగా నాణ్యంగా నిర్మించాలని కోరారు

## ఆటోడ్రైవర్లకు తల్లాడ ఎస్సై హెచ్చరిక



తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో: ఖమ్మంజిల్లా పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు తల్లాడ మండలంలో ఉన్న ఆటోలు, టాటాఏసీ వ్యాన్ డ్రైవర్లు తప్పనిసరిగా నియమాలను పాటించాలనీ తల్లాడ ఎస్సై కొండల్ రావు అన్నారు. ఆటో,వ్యాను, ఏ వాహనమైన పూర్తిగా డాక్యూమెంట్స్ తో కండిషన్ లో ఉండాలి. అదేవిధంగా లైసెన్స్, ఇన్సూరెన్స్, తదితర పత్రాలన్నీ కలిగి ఉండాలి. ఆటోడ్రైవర్లు కూలీలతో భారీగా ప్రజలను తరలిస్తున్నారు. అలా చేసిన ఎడల ఓవర్ లోడ్ తో వెళితే చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని ఎస్ఐ అన్నారు. నిబంధనలు కచ్చితంగా పాటించాలి. డ్రైవర్ పక్కన అటు ఇటు ఎవరు కూర్చోకూడదు .ఆటోల్లో , వ్యాన్ లలో సామర్థ్యానికి మించి కూలీ ప్రయాణికులను ఎక్కించరాదు. ఎక్కిస్తే కఠిన చర్యలు ఉంటాయి. ఆటోల్లో పెద్ద పెద్ద సౌండ్ పెట్టి వాహనాలు నడపొద్దు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు విధిగా పాటించాలి. లేనిపక్షంలో డ్రైవర్లపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని సబ్ ఇన్స్పెక్టర్ కొండలరావు హెచ్చరించారు.

## గీత ఖార్మికుడి కుటుంబానికి గోపా డివిజన్ అధ్యక్షులు పరామర్శ

- పేదల పట్ల ప్రేమకు నిలువెత్తు నిదర్శనం సమ్మి గౌడ్ ఫౌండేషన్ సేవలు
-గుణగంటి మల్లమ్మ దశదిన కర్మకు 50 కేజీల బియ్యం, నెలసరి నిత్యావసర వస్తువులు అందజేసిన చిలువేరు సమ్మయ్య గౌడ్
- ఆపద అని తెలిస్తే చాలు వెంటనే తన వంతు సహాయాన్ని అందజేస్తున్న సమ్మి గౌడ్



తరంగాలు/కేసముద్రం/
కేసముద్రం మండలం కాట్రపల్లి గ్రామంలో గుణగంటి నర్సయ్య భార్య గుణగంటి మల్లమ్మ ఇటీవల గుండెపోటుతో మరణించాగా విషయం తెలిసిన వెంటనే సమ్మి గౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ అక్కడికి వెళ్లి ఆమె కుటుంబ సభ్యులైన కుమారుడు వెంకన్న కోడలు సుజాత, కూతురు సైదమ్మ అల్లుడు వెంకన్న లను పరామర్శించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని, ప్రగాఢ సంతాపం తెలిపారు. అనంతరం సమ్మి గౌడ్ ఫౌండేషన్ ద్వారా 50 కేజీల బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక మాజీ సర్పంచ్ జల్లె సైదమ్మ రవీందర్, పద్మశాలి సంఘం మండల అధ్యక్షులు సామల నరసయ్య లు మాట్లాడుతూ అన్నా ఇలా ఆపద ఉందని తెలియజేస్తే చాలు నేనున్నానంటూ భరోసా కల్పిస్తూ పేదల పక్షాన నిలుస్తూ వారి కష్టాలలో భాగస్వాములై నిరుపేదలకు సహాయం అందజేస్తున్న ఘనత సమ్మి గౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ కి ఉందని అన్నారు. అడగకుండానే సమ్మిగౌడ్ సేవలు నిరుపేద కుటుంబాలకు ఎన్నో విధాలుగా అందుతున్నాయని వారన్నారు. సమ్మన్న అనే వాడు నాయకుడు కాదని సమాజానికి ఒక మంచి సేవకుడిలా ఉంటున్నాడని ఈ విషయం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నామని అలాంటి మంచి మనిషికి అందరి అండదండలు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నామని అని వారన్నారు. ఈ కార్యక్రమంలో మండల పద్మశాలి అధ్యక్షులు సామల నర్సయ్య,చాగంటి రాములు,చీకటి ప్రశాంత్, పుట్ట ప్రభాకర్ గౌడ్, బూర సురేష్ గౌడ్, శీలం మహేష్,దేవేందర్, రాజేందర్,సుమన్,రాజ్ కుమార్ ,వంశీ, మహేందర్, అశోక్, సన్నీ, శ్రీను, సంతోష్, సతీష్, కొండేటి కళాధర్,తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న తెలంగాణ ప్రభుత్వం

- సీతారామ ప్రాజెక్టుతో జిల్లాను సస్యశ్యామలం చేస్తా
- భద్రాద్రి కోల్డ్ స్టోరేజ్ ను ప్రారంభించిన మంత్రి తుమ్మల



తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం : తల్లాడ ప్రపంచంలోనే అన్ని ఉద్యోగాల కంటే వ్యవసాయ ఉద్యోగమే ఎంతో సంతృప్తిని ఇస్తుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. గురువారం ఖమ్మంజిల్లా తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో నూతనంగా నిర్మించిన భద్రాద్రి కోల్డ్ స్టోరేజ్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎన్ని ఉద్యోగాలు ఉన్నప్పటికీ వ్యవసాయం చేసే ఉద్యోగమే మనశ్శాంతిని ఇస్తుందన్నారు. అమెరికాలో ఐటీ ఉద్యోగాలు చేస్తున్న వారు కూడా స్వగ్రామాలకు వచ్చి వ్యవసాయం చేసుకుంటున్నారని ఈ సందర్భంగా వ్యవసాయ ప్రాముఖ్యతను వివరించారు. అక్కడ పది లక్షలు వచ్చినా ఇక్కడ రెండు లక్షలు వచ్చిన సంతృప్తిగా ఉంటుందన్నారు. దేశానికి వెన్నెముక రైతేనని పునరుద్ఘాటించాడు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమమే దిశగా పనిచేస్తుందని గుర్తు చేశారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కోసం కోల్డ్ స్టోరేజీలు ఎంతో మేలన్నారు. వ్యవసాయ రంగంలో తెలంగాణ భారతదేశంలోనే ప్రథమ స్థానంలో ఉందన్నారు. తన చిరకాల వాంఛ అయిన సీతారామ ప్రాజెక్టును పూర్తి చేసి జిల్లా రైతంగంతో పాటు వైరా, సత్తుపల్లి నియోజకవర్గాల రైతుల పంటలను కాపాడుతానన్నారు. వరి, మిర్చితోపాటు ఈ రెండు నియోజకవర్గాల్లో పామాయిల్ సాగును కూడా విస్తరింప చేయాలని తెలిపారు. రైతుల సంక్షేమం కోసం కోల్డ్ స్టోరేజ్ ను నిర్మించిన నిర్వాహకులు చావా శ్రీనివాసరావును రైతుల పక్షాన మంత్రి అభినందించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి, వైరా ఎమ్మెల్యేలు మట్టా రాగమయి దయానంద్, మాలోతు రాందాసు నాయక్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువాళ్ల దుర్గాప్రసాద్, మాజీ సర్పంచ్ మారెళ్ళ మమత, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# అధికార కాంగ్రెస్ పార్టీ అనుబంధ యూనియన్ ఆర్టీసీ ఐఎన్టీసీయూ

- ఎస్.డబ్ల్యూ.యూ రాష్ట్ర సెక్రటరీ జనరల్ గా హనుమంతు నియామకంపట్ల హర్షం



నర్సంపేట / తరంగాలు
సీఎం రేవంత్ రెడ్డికి - రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఐఎన్టీసీయూ జాతీయ అధ్యక్షులు సంజీవరెడ్డికి కృతజ్ఞతలు తెలియజేసిన టీజేఎంయూ నర్సంపేట డిపో మాజీ సెక్రటరీ గొలనకొండ వేణు తెలంగాణ అధికార కాంగ్రెస్ పార్టీ అనుబంధ టీఎస్ ఆర్టీసీ యూనియన్ ఐఎన్టీసీయూ - స్టాఫ్ అండ్ వర్కర్ యూనియన్ (ఎస్.డబ్ల్యూ.యూ)కు అతి ముఖ్యమైన పదవి రాష్ట్ర సెక్రటరీ జనరల్ గా టీజేఎంయూ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్ కు వరించడం పట్ల టీజేఎంయూ నర్సంపేట డిపో మాజీ సెక్రటరీ గొలనకొండ వేణు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వేణు శుక్రవారం పాత్రికేయులకు పత్రిక ప్రకటన విడుదల చేశారు. కాంగ్రెస్ పార్టీ వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా, ఆర్టీసీ టీజేఎంయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, జేఏసీ కన్వీనర్ గా హనుమంతు ముదిరాజ్ వివిధ పదవులలో ఉంటూ యావత్ ఆర్టీసీ కార్మికుల ఆక్సిజన్ అయినటువంటి ఆర్టీసీ ప్రభుత్వ విలీనం కోసం, కార్మికుల సంక్షేమం కోసం, ఆర్టీసీ కార్మికుల సుదీర్ఘ సమస్యల కోసం నిరతంరం గత భారాస ప్రభుత్వంపై వీరోచితంగా పోరాటం చేసి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి తన పాత్రను నిర్వర్తించిన హనుమంతు ముదిరాజ్ చేసిన కృషిని గుర్తించి సీఎం రేవంత్ రెడ్డి, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఐఎన్టీసీయూ జాతీయ అధ్యక్షులు డా.జి.సంజీవరెడ్డి అధికార కాంగ్రెస్ పార్టీకి అనుబంధ యూనియన్ ఐఎన్టీసీయూ - (ఎస్.డబ్ల్యూ.యూ)కి హనుమంతు ముదిరాజ్ ను రాష్ట్ర సెక్రటరీ జనరల్ గా నియమించడం పట్ల వేణు కృతజ్ఞతలు తెలియజేశారు. ఐఎన్టీసీయూ (ఎస్.డబ్ల్యూ.యూ) యూనియన్ రాష్ట్ర సెక్రటరీ జనరల్ హోదాలో హనుమంతు ముదిరాజ్ వన్నె తీసుకువస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వ విలీనం సంపూర్ణం కోసం, ఆర్టీసీ ఉద్యోగుల్ని ప్రభుత్వంలో విలీనం చేయుటకు కృషి చేయడానికే టీజేఎంయూ యూనియన్ ను ఎస్.డబ్ల్యూ.యూలో విలీనం చేయడం జరిగిందన్నారు. హనుమంతు ఆర్టీసీ కార్మికులకు, కాంగ్రెస్ ప్రభుత్వానికి వారధిగా ఉండి కార్మికులకు రావలసిన రెండు పీఆర్సీలను, పెండింగ్ బకాయిలను ఇతరత్ర తదితర సమస్యల పరిష్కారం కోసం పాటు పడుతారని వేణు అన్నారు. కావున ఆర్టీసీలోనున్న అన్ని యూనియన్ లలోనున్న ప్రతి ఒక కార్మికుడు కూడా అధికార కాంగ్రెస్ పార్టీ అనుబంధమైన ఐఎన్టీసీయూ - ఎస్.డబ్ల్యూ.యూనియన్ లో చేరి యూనియన్ ను బలోపేతం చేయవలసిందిగా వేణు కోరారు.

# బంజారాల భాష గొప్పతనాన్ని కవిత్వాల ద్వారా వివరించిన విఎన్ బ్రదర్స్

- కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బంజారాలను అన్ని విధాల ఆదుకోవాలి.
- ఏఐబిఎస్ఎస్ భట్టు వెంకన్న, భట్టు నాగేశ్వరరావు బ్రదర్స్.



పినపాక/తరంగాలు
అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా లయోలా కాలేజ్ విజయవాడ వేదికగా కేంద్ర సాహిత్య అకాడమీ మాతృ భాష ప్రాధాన్యత గురించి బంజారా భాషా గొప్పతనం గురించి అద్భుతంగా తమ కవిత్వాలు ద్వారా ఆవిష్కరించారు విఎన్ బ్రదర్స్ భట్టు వెంకన్న భట్టు నాగేశ్వర్ రావు. భారతదేశంలో నివసించే 14 కోట్ల బంజారా ప్రజల వేష భాష యాస ఒకటే ఉన్నప్పటికీ బంజారా భాషకు లిపి లేదని తమ కవిత్వంలో రూపంలో ఆవేదన వ్యక్తం చేశారు. బంజారా భాషకు కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగంలోని ఎనిమిదవ షెడ్యూల్లో చేర్చి బంజారా భాష గౌరవాన్ని కాపాడాలని తమ కవిత్వంలో అద్భుతంగా కేంద్ర ప్రభుత్వానికి సాహిత్య అకాడమీ వేదిక ద్వారా వివారించారు. వి యన్ బ్రదర్స్ రెండవ శేషన్కు అధ్యక్షత వహించిన భట్టు నాగేశ్వరరావు మాట్లాడుతూ గిరిజనులలో బడుగు బలహీన వర్గాలలో అంతరించిపోతున్న తమ భాషలను కాపాడాల్సిన బాధ్యత ఆయా ప్రభుత్వాల మీద ఉందన్నారు. నిరుపేదలు పేదరికంలో ఉండి తమ పిల్లలకు చదువులకు దూరం చేసుకుంటున్నారని వారిలో చైతన్యాన్ని నింపాలనే తపన వారి కవిత్వంలో ఉట్టిపడింది. అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం బలహీన ప్రజానీకానికి చేయూతనివ్వాలని కవిత్వం ద్వారా కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆడపిల్లలని అమ్ముకుంటున్నారని గిరిజన బడుగు బలహీన ప్రజానీకానికి తమ కవిత్వం ద్వారా చైతన్య అక్షర వారధి కట్టారు. ఈసందర్భంగా భట్టు వెంకన్న ను భట్టు నాగేశ్వరా రావు ను సాహిత్య అకాడమీ రీజనల్ కార్యదర్శి షణ్ముఖనంద బెంగళూర్ విభాగం వారు ఘనంగా సత్కరించారు. ఈ కవి సమ్మేళనంలో తమిళనాడు రాజు కవి ఆనందం రాజు వసుమలి కర్ణాటక రాష్ట్రా కావయిత్రి అక్షర వివిధ రాష్ట్రాల కవులు కళాకారులు మేధావులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ జిల్లా నాయకులు మళ్లీడు వెంకన్న ఆక్రమ ఆస్తులపై విచారణ జరిపించాలి

- విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కొండపర్తి సురేష్,గ్రామస్థుల డిమాండ్



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో:** పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలంలోని చేగొమ్మ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు మళ్లిడి వెంకన్న అధికారం మావెంట ఉన్నదని ఆనాటి ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి అండతో చెగోమ్మ గ్రామ ప్రజలను,మండల అధికారులను బెదిరించి కోట్లాది రూపాయల విలువైన భూములను, తన పేరు మీద చేసుకోవడం కాకుండా ప్రభుత్వ చెరువులో మట్టిని తరలించి లక్షలాధి రూపాయలు అక్రమంగా సంపాదించారని, అందుకని మళ్లిడి వెంకన్న చేసిన అక్రమాలపై తక్షణమే ప్రభుత్వ అధికారులు విచారణ జరపాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కొండపర్తి సురేష్, మండల,గ్రామ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం నాడు చేగొమ్మ గ్రామం నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మళ్ళీడు వెంకన్న ఇంటి వాస్తు బాగాలేదని గ్రామంలో ఏంది తరబడి నుండి ఉన్న పీర్ల సావిడిని ఆక్రమించారని,అంతే కాకుండ ప్రభుత్వ బస్టాండ్ ను కూల్చివేసి దాని ఆనవాళ్ళు కూడా లేకుండా స్వాదీనం చేసుకొన్నారని అయన ఆరోపించారు. అదే విధంగా ముస్లిం మతస్థుల స్మశానా వాటిక కభరస్థాన్ భూమిని ఆక్రమించి దాని చుట్టూ కంచె కూడా ఎర్పాటు చేసి దాని పక్కనే ఉన్న తన స్వంత భూమిలో కలుపుకొన్నారని చెప్పారు. గ్రామ పంచాయితీకి చెందిన మంచి నీటి బోరును ఆక్రమించి పైపులు వేసుకొని తన స్వంత పొలాలకు మల్లించిన ఘనత మళ్లీడి వెంకన్న దని తెలిపారు. అంతేకాకుండా అధికారాన్ని అడ్డుపెట్టుకొని అధికారులను బెదిరించి గ్రామ పంచాయతీ చెరువులోని మట్టిని జాతీయ రహదారి కాంట్రాక్టర్లకు అక్రమంగా అమ్ముకొన్నాడని చెప్పారు. అదే విదంగా తనకు సొతమయిన 42 ఎకరాల భూమి కాకుండా అక్రమంగా ఆక్రమించుకొన్న భూములు మొత్తం కలిపి 55 ఎకరాల భూమిని అక్రమంగా పట్టా చేయించుకొని దాని మీద ప్రభుత్వం అందిస్తున్న రైతు బంధును కూడా పొందుతున్నారని అన్నారు. వీటితో ఆగకుండా ప్రభుత్వం దనంతో తన సొంత భూములకు రోడ్డు వేయించుకొన్నాడని దుయ్యబట్టారు. ఇదేమిటని ప్రశ్నించిన వారిని బెదిరించారని విమర్శించారు. ఈ విషయంపై గతంలో అనేక అధికారులకు ఎన్ని సార్లు పిర్యాదులు చేసినఅప్పటికి అధికారులు మా మాటలను పెడచేవిన పెట్టారని విమర్శించారు. గతంలో అధికార పార్టీ అండదండలు చూసుకొని గ్రామంలో ఇక అంత నాదే అంటూ ప్రభుత్వ, ప్రవేట్ వ్యక్తుల నుండి బెదిరించి అనేక రూపాయలు దండుకున్నాడని ఈ మొత్తం వ్యవహారం పై క్షేత్రస్థాయిలో విచారణ జరపాలని సంబధిత అధికారులను కోరారు. ముస్లిం మత పెద్దలు షేక్ సాహెబ్ హుస్సేన్ మాట్లాడుతూ ఖర్మకాలి గ్రామంలో ఎవరైనా మా కులస్థులు మరణిస్తే అంతిమ సంస్కారాలు చేయటానికి మాకు స్థలం లేకుండా ఆక్రమించారని మా మాతాచారం ప్రకారం అంతిమ కార్యక్రమాలు చేసుకోలేకపోతున్నావని వాపోయారు. మాకు మళ్లీడి వెంకన్న అనబడే వ్యక్తి నుండి కాపాడాలని,తక్షణమే ప్రభుత్వ అధికారులు మా గ్రామానికి ఈ సమస్యలకు తగు పరిష్కారాలు చూపగలరని విన్నవించారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కొండపర్తి సురేష్, బోలికొండ శ్రీనివాస్,మల్లిడి సత్యనారాయణ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చీమలధారి రాములు, మాజీ సర్పంచులు నర్రా సీతారాములు,రెడ్డి మల్ల రవణమ్మ వెంకన్న,మాజీ ఉపసర్పంచ్ బత్తుల నాగేశ్వరరావు, నాయకులు అంబాల రామారావు, ఆత్మకూరి వెంకన్న, మద్దినేని వెంకన్న, చిర్ర శ్రీహరి, రేగుల యలమంచి, నర్ర కోటయ్య, మొక్క విరభద్రం,బొల్లం నాగేశ్వరావు, చామకూరి పుల్లయ్య, మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీకి అడ్డదారిలో విరాళాలు

- కేంద్ర దర్యాప్తు సంస్థల దుర్వినియోగం
- వివిధ కంపెనీల నుంచి కోట్లల్లో వసూళ్లు
- న్యూస్ పోర్టళ్ళ నివేదిక వెల్లడి



న్యూఢిల్లీ : కేంద్ర దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేయడం ద్వారా వివిధ కంపెనీల నుంచి పెద్ద మొత్తంలో బీజేపీ విరాళాలు సేకరించిన వివరాలు బహిర్గతమయ్యాయి. బీజేపీకి రూ.335కోట్ల మొత్తాల విరాళాల కోసం 2018-19 నుండి 2022-23 వరకు 30 కంపెనీలు ఎన్ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, ఆదాయపన్ను శాఖల చర్యలు, దాడులు ఎదుర్కొన్న వివరాలను న్యూస్ లాండ్రీ, న్యూస్ మినిట్ వంటి వార్తా పోర్టళ్ళు విడుదల చేశాయి. వీటిలో, 23 కంపెనీలు 2014 నుంచి కేంద్ర దర్యాప్తు సంస్థల చర్యలు ఎదురయ్యేంతవరకు బీజేపీకి ఒక్క రూపాయి కూడా విరాళంగా ఇవ్వలేదు. కేంద్ర సంస్థలు కంపెనీలకు వెళ్ళిన నాలుగు మాసాల వ్యవధిలోనే నాలుగు కంపెనీలు రూ.9.05 కోట్లకు పైగా మొత్తాన్ని బీజేపీకి అందచేశాయి. గతంలో పార్టీకి విరాళమిచ్చిన ఆరు కంపెనీలు ఈ దాడులు మొదలైన తర్వాత మరింత పెద్ద మొత్తాలను అందచేశాయి. గతంలో బీజేపీకి విరాళాలు ఇచ్చినా కూడా ఒక ఏడాది పాటు ఇవ్వని ఆరు కంపెనీలపై కేంద్ర సంస్థలు చర్యలు తీసుకున్నాయి. విరాళాలు ఇచ్చిన 30 కంపెనీల్లో మూడు కంపెనీలకు కేంద్ర ప్రభుత్వం అవసరమైన అనుమతులు ఇచ్చిందనే ఫిర్యాదులు కూడా వున్నాయి. ఐదేండ్లపాటు కంపెనీల ఆర్థిక లావాదేవీల స్టేట్‌మెంట్‌లను, ఎన్నికల కమిషన్ పత్రాలను పరిశీలించిన తర్వాత కేంద్ర దర్యాప్తు సంస్థల బెదిరింపులతో వసూలు చేసిన విరాళాల వివరాలతో న్యూస్ మినిట్, న్యూస్‌లాండ్రీల బృందం ఒక నివేదికను రూపొందించింది. తమిళనాడు, కర్నాటక, తెలంగాణా, మధ్యప్రదేశ్ వంటి రాష్ట్రాల్లోని కంపెనీలు బీజేపీకి విరాళమిచ్చాయి. కోటి రూపాయిలకు పైగా విరాళమిచ్చిన పక్షాల సమాచారాన్ని మీడియా బృందం చెక్ చేసింది. దాడుల సందర్భంగా కొన్ని సంస్థలు విరాళమిస్తే, ఇతర కంపెనీలపై దాడులు చేస్తుండగానే విరాళం అందచేసిన కంపెనీలు కొన్ని వున్నాయి. విరాళాలు అందిన తర్వాత కొన్ని కంపెనీలపై చర్యలు విరమించుకోవడం కూడా జరిగింది. మరికొన్ని కంపెనీలపై ఇంకా చర్యలు కొనసాగుతునే వున్నాయి. 2022-23లో ఎన్నికల బాండ్ల ద్వారా బిజెపి రూ.1300కోట్లు వసూలు చేసింది .2018 -2022 మధ్యలో బీజేపీ అందుకున్న మొత్తం విరాళాల్లో 57శాతం ఎన్నికల బాండ్ల ద్వారానే వచ్చాయి. గత పదేండ్లలో ఎన్నికల ట్రస్టుల ద్వారా కూడా పెద్ద మొత్తాలనే సేకరించింది. వివిధ ట్రస్టుల ద్వారా రూ.1893 కోట్లను బిజెపి వసూలు చేసింది. కొద్ది రోజుల క్రితమే రాజ్యాంగ విరుద్ధమంటూ ఎన్నికల బాండ్లను సుప్రీం కోర్టు రద్దు చేసింది. న్యూస్ పోర్టళ్ళ నివేదిక నేపథ్యంలో సిపిఎం నేత సీతారాం ఏచూరి దీనిపై స్పందిస్తూ, ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాలను కూలదోయడానికి ఇడి, సిబిలను ఉపయోగించడమే కాకుండా బ్లాక్‌మెయిలింగ్ కళలో కూడా మోడీ ప్రభుత్వం సిద్ధహస్తురాలని తాజా వివరాలతో రుజువైందని విమర్శించారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్టు పెట్టారు.

# సింగరేణిలో 485 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్లు

- సింగరేణిలో వెయ్యి మందికి కారుణ్య నియామకాలు
- కొత్తగూడెంలో 10.5 మెగావాట్ల సోలార్ ప్లాంట్ ప్రారంభానికి సిద్ధం చేయండి
- థర్మల్ విద్యుత్ కేంద్రాలకు బొగ్గు కొరత లేకుండా చూడాలి
- తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో:** సింగరేణి కాలరీస్ లో ఖాళీగా ఉన్న 317 డైరెక్ట్ రిక్రూట్మెంట్ పోస్టులను, 168 ఇంటర్నల్ రిక్రూట్మెంట్ పోస్టులను తక్షణమే భర్తీ చేసేందుకు నోటిఫికేషన్లు సిద్ధం చేయాలని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సింగరేణి ఛైర్మన్ అండ్ ఎండీ బలరామ్ నాయక్ ను ఆదేశించారు. సింగరేణి లో కారుణ్య నియామక ప్రక్రియను వేగంగా చేపట్టాలని, ఈ ఏడాదిలో కనీసం వెయ్యి మంది వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలన్నారు. సింగరేణి కాలరీస్ ఆధ్వర్యంలో చేపట్టాల్సిన అభివృద్ధి , సంక్షేమ కార్యక్రమాలపై బుధవారం సచివాలయంలో సింగర్రేణి సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరామ్, డైరెక్టర్(పర్సనల్) ఎన్ వికె శ్రీనివాస్, ఇతర అధికారులతో డిప్యూటి సీఎం ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటి సీఎం మాట్లాడుతూ ఉద్యోగాల నియామక ప్రక్రియ చాలా పారదర్శకంగా ఉండాలన్నారు. పరీక్షల్లో ఏలాంటి అవకతవకలు జరిగినా ఉపేక్షించేది లేదన్నారు. నోటిఫికేషన్ల ప్రక్రియ పకడ్బందీగా ఉండాలని సూచించారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సింగరేణి ఉద్యోగ మేళలో ఇచ్చిన హామీ మేరకు వారసుల వయో పరిమితిని 35 ఏళ్ల నుంచి 40 ఏళ్లకు పెంచే విషయంలో వీలైనంత త్వరగా సానుకూల నిర్ణయం తీసుకోవాలని తెలిపారు. సింగరేణి కార్మికుల కోసం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తో ఏలాంటి ప్రీమియం చెల్లించనవసరం లేకుండా చేసుకున్న రూ.కోటి ప్రమాద బీమా అవగాహన ఒప్పందం పురోగతి గురించి ఆరా తీశారు. ప్రమాదభరితమైన బొగ్గు రంగంలో పనిచేస్తున్న 43 వేల మంది ఉద్యోగులకు కోటి రూపాయల ప్రమాద బీమా అందించడం ద్వారా వారి కుటుంబాలకు ఆర్థిక భద్రత ను కల్పించిన వారమవుతామని తెలిపారు. ఇప్పటి వరకు కోల్ ఇండియాలోనూ ఇలాంటి ఒప్పందం లేదని, త్వరలో మిగిలిన బ్యాంకులతోనూ ఈ ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని సీఎండి బలరామ్ ఉప ముఖ్యమంత్రికి వివరించారు. కోటి ప్రమాద బీమాపై కార్మికులకు అవగాహన కల్పించాలని డిప్యూటి సీఎం సూచించారు. సింగరేణి ఆధ్వర్యంలో కొత్తగూడెంలో నిర్మించిన 10.5 మెగావాట్ల సోలార్ ప్లాంట్ను ఈ నెల 26వ తేదీన ఆవిష్కరణకు ఏర్పాట్లు చేయాలని డిప్యూటి సీఎం సింగరేణి అధికారులను ఆదేశించారు. సింగరేణి ఆధ్వర్యంలో చేపట్టిన మిగిలిన సోలార్ ప్లాంట్లను త్వరగా పూర్తి చేయాలన్నారు. సింగరేణి ఉద్యోగులు, అధికారుల సౌకర్యార్థం హైదరాబాద్ లో నిర్మించతలపెట్టిన అతిథి గృహం భూమి పూజ కార్యక్రమానికి ఏర్పాట్లు చేయాలన్నారు. త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం తరపున హాజరై శంకుస్థాపన చేస్తామన్నారు. సింగరేణి కార్మికుల సంక్షేమం కోసం సహకారం అందించేందుకు ప్రభుత్వం సంసిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. ఇదే కాకుండా గోదావరిఖని, మంచిర్యాల కార్మికులకు సురక్షిత మంచినీరు అందించేందుకు వీలుగా చేపట్టిన ర్యాపిడ్ గ్యావిటీ ఫిల్టర్లను ప్రారంభించడానికి సిద్ధం చేయాలన్నారు. ఈ వేసవిలో విద్యుత్ డిమాండ్ ఎక్కువగా ఉండే అవకాశం ఉన్న నేపథ్యంలో బొగ్గు ఉత్పత్తి, రవాణాలపై రోజువారీ సమీక్ష నిర్వహించాలని ఆదేశించారు. థర్మల్ విద్యుత్ కేంద్రాలకు బొగ్గు కొరత లేకుండా చూడాలన్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆదేశాల మేరకు సింగరేణిలో ఖాళీగా ఉన్న 317 డైరెక్ట్, 168 ఇంటర్నల్ పోస్టులకు గురువారం నోటిఫికేషన్ల ను జారీ చేస్తున్నామని ఆసంస్థ ఛైర్మన్ అండ్ ఎండీ ఎన్ బలరామ్ వెల్లడించారు. డిప్యూటీ సీఎంతో భేటీ అనంతరం హైదరాబాద్ సింగరేణి భవన్ లో డైరెక్టర్లతో సమావేశం నిర్వహించారు. వారసుల వయో పరిమితిని 40 ఏళ్లకు పెంచే ప్రతిపాదనలపై అన్ని చర్యలు తీసుకోవాలని డైరెక్టర్ (పర్సనల్) ఎన్ వికె శ్రీనివాస్ ను ఆదేశించారు. కొత్తగూడెం సోలార్ ప్లాంట్ ప్రారంభం పనులను, అలాగే హైదరాబాద్ అతిథి గృహం భూమి పూజ కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు.

# బస్సు ఢీకొని వ్యక్తి మృతి

## రూ.1.49 కోట్ల పరిహారం

**థానే :** ఓ రోడ్డు ప్రమాద ఘటనలో కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. ఐదేళ్ల క్రితం నాసిక్ సమీపంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వ్యక్తి కుటుంబానికి రూ.1.49 కోట్ల పరిహారం చెల్లించాలని మోటార్ యాక్సిడెంట్ క్లెయిమ్స్ ట్రైబ్యునల్ తీర్పునిచ్చింది. ఈ మేరకు సంబంధిత వ్యక్తులకు కోర్టు ఆదేశాలు జారీ చేసింది. ముంబైలోని బోరివలిలో నివాసం ఉంటున్న నీలేశ్ జోషి (39) అనే వ్యక్తి 2018 నవంబర్ 10వ తేదీన తన ఎస్‌యూవీ కారులో వెళుండగా నాసిక్ సమీపంలోని సిన్నార్-షిర్డీ రోడ్డులోని పెట్రోల్ పంపు వద్ద ఓ బస్సు ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో నీలేశ్‌తో పాటు అదే కారులో ప్రయాణిస్తోన్న మరో అయిదుగురు మృతి చెందారు. నీలేశ్ చనిపోయే నాటికి ఓ ప్రైవేటు ఇన్‌ఫ్రాస్ట్రక్టర్ సంస్థలో పనిచేస్తున్నాడు. అప్పట్లోనే అతను నెలకు రూ.లక్ష వేతనంగా పొందుతున్నాడు. మరో కన్సల్టెన్సీ సంస్థకు అందిస్తున్న సేవలకు గాను నెలకు రూ.75వేలు సంపాదిస్తున్నాడు. ఈ ప్రమాదంలో నీలేశ్ మృతి చెందడంతో అతనిపైనే అధారపడిన అతని కుటుంబం కేసు నమోదు చేశారు. ఇటీవల మోటార్ యాక్సిడెంట్ క్లెయిమ్స్ ట్రైబ్యునల్ ముందుకు ఈ కేసువిచారణకు రాగా మృతుడి తరపు బంధువులు కోర్టుకు వివరాలను అందించారు. ఫిబ్రవరి 12 నాటి తన ఉత్తర్వుల మేరకు వివరాలను



గురువారం అందుబాటులో ఉంచారు. దీనిని పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం నీలేశ్ బంధువులకు రూ.1.49 కోట్ల పరిహారాన్ని చెల్లించాలని ఆదేశించింది. పిటిషన్ దాఖలు చేసినప్పటి నుంచి ఆ మొత్తానికి 7.5 శాతం వడ్డీని కూడా జత చేసి అందించాలని తీర్పు వెలువరించింది. బస్సు యజమాని చంద్రకాంత్ లక్ష్మీనారాయణ ఇందాని నిర్లక్ష్యంగా బస్సు నడిపి ప్రమాదానికి కారణం అయినందుకుంకు గానూ అతను, యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్‌కు రూ. 1.49 కోట్లు చెల్లించాలని కోర్టు తన ఉత్తర్వుల్లో ఆదేశించింది.

### 26న విచారణకు హాజరుకావాలని కవితకు సీబీఐ నోటీసులు



**ఢిల్లీ** : దేశవ్యాప్తంగా పెనుసంచలనం సృష్టించిన ఢిల్లీ లిక్కర్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో నిందితురాలిగా పేర్కొంటూ కవిత పేరు సీబీఐ ఛార్జిషీటులో పేర్కొంది. ఈ నెల 26న విచారణకు హాజరుకావాలని కవితకు సీబీఐ నోటీసులు ఇచ్చింది. కాగా ఇప్పటివరకు ఆమెను నిందితురాలిగా చేర్చకుండానే నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే.

# 26న ట్రాక్టర్లతో జాతీయ రహదారుల దిగ్బంధం

- రైతులంతా తమ ట్రాక్టర్లతో జాతీయ రహదారులను దిగ్బంధించండి – రైతు సంఘాల పిలుపు



**న్యూఢిల్లీ :** కనీస మద్దతు ధర సహా ఇతర డిమాండ్ల పరిష్కారం కోసం ఢిల్లీ శివార్లలో ఆందోళన చేస్తున్న రైతు సంఘాలు తమ భవిష్యత్ కార్యాచరణను ప్రకటించాయి. ఫిబ్రవరి 26న అన్ని జాతీయ రహదారులపై ట్రాక్టర్ మార్చ్ నిర్వహించాలని నిర్ణయించారు. రైతులంతా తమ ట్రాక్టర్లతో జాతీయ రహదారులను దిగ్బంధించాలని పిలుపునిచ్చారు. ఇక మార్చి 14న ఢిల్లీలోని రామ్‌లీలా మైదాన్‌లో మహాపంచాయత్‌లో చేపట్టనున్నట్లు తెలిపారు. మరోవైపు పంబాజ్-హర్యానా సరిహద్దుల్లో ఖనౌరి వద్ద చోటుచేసుకున్న రైతు మరణంపై హర్యానా ముఖ్యమంత్రి, హోం మంత్రిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. రైతు మృతికి సంతాపం ప్రకటిస్తూ దేశవ్యాప్తంగా శుక్రవారం బ్లాక్ డేగా పాటించాలని రైతులను సంయుక్త కిసాన్ మోర్చా కోరింది. స్వతంత్రంగా తన ఆందోళననునిర్వహిస్తోందని రాజేవాల్ పేర్కొన్నారు. పంజాబ్, హర్యానాతోపాటు ఇతర రాష్ట్రాల నుండి అనుబంధంగా ఉన్న పలువురు నాయకులు ఈ సమావేశంలో పాల్గొని నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. హర్యానాలోని పలు ప్రాంతాల్లో రైతు సంఘాల ఆందోళన కొనసాగింది. రైతుల ఆందోళన కారణంగా టిక్రి బోర్డర్, శంభు బోర్డర్‌లో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు. ఉద్యమం విజయం సాధించాలంటే శాంతియుతంగా ఉండాలని రైతులకు పిలుపునిచ్చారు రైతు నేతలు. ఆందోళనను దెబ్బతీసే అంశాల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఢిల్లీ మార్చ్ శాంతియుతంగానే సాగుతుందని, శాంతికి విఘాతం కలిగించే ఉద్దేశం తమకు లేదని స్పష్టం చేశారు

# కీచక ప్రిన్సిపాల్



- దేహశుద్ధి చేసిన విద్యార్థులు

**రాజంపేట :** అన్నమయ్య జిల్లా రాజంపేట మండలం నారాయణాద్రి పాలిటెక్నిక్ కాలేజీలో జయప్రకాష్ నారాయణ ప్రిన్సిపల్‌గా పనిచేస్తున్నారు. గత కొద్దిరోజులుగా విద్యార్థుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించడంతో పాటు విద్యార్థినిలను మానసికంగా శారీరకంగా వేధించడం మొదలుపెట్టాడు. పేద విద్యార్థిలను దత్తత తీసుకుని చదివిస్తానని, అమ్మాయిలను నమ్మించే ప్రయత్నం చేశాడు. వారిని లొంగదీసుకోవడం కోసం ద్వందార్థాలతో మాట్లాడటం మొదలుపెట్టాడు. ప్రిన్సిపల్ కదాని ఇంతకాలం సర్దుకు పోయారు. యవ్వారం శృతిమించడంతో సినిమా చూపించారు. గత కొద్ది కాలంగా ప్రిన్సిపల్ వేధింపులను విద్యార్థులు మౌనంగా భరిస్తూనే ఉన్నారు. కీచక ప్రిన్సిపల్ వెకిలి చేష్టలు శృతిమించుకోవడంతో విద్యార్థులు విసిగిపోయారు. తాజాగా ఒక అమ్మాయితో అసభ్యకరంగా ప్రవర్తించడంతో స్టూడెంట్స్ అందరూ ఒకటిగా కలసి అధ్యాపకుడికి దేహశుద్ధి చేశారు. అనంతరం కీచక ప్రిన్సిపాల్‌ను మన్నూరు పోలీసులకు అప్పచెప్పారు. గత కొద్దిరోజులుగా అధ్యాపకుడు తమని మానసికంగా ఇబ్బంది పెడుతున్నాడని విద్యార్థులు గోడు వెళ్ళబోసుకున్నారు. తమకు న్యాయం చేయాలని మన్నూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. విద్యార్థినిలతో అసభ్యంగా మాట్లాడిన ప్రిన్సిపల్ వాయిస్ రికార్డులను పోలీసులకు అందించారు. తమకు న్యాయం చేయాలని రోడ్డుపై బైఠాయించి నిరసనకు దిగిన కాలేజ్ విద్యార్థిని, విద్యార్థులకు మన్నూరు పోలీసులు భరోసా ఇచ్చారు. ఇక మీదట అలా జరగకుండా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. దీంతో విద్యార్థులు శాంతించారు. ప్రిన్సిపల్‌ను అదుపులోకి తీసుకున్న పోలీసులు విచారణ చేపట్టారు.

# వెబ్‌సైట్‌లో ఇంటర్ హాల్ టికెట్లు




**తరంగాలు/–అమరావతి బ్యూరో :** ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల హాల్ టికెట్లను వెబ్‌సైట్‌లో పొందుపరిచినట్లు బోర్డు కార్యదర్శి సౌరబ్ గౌర్ వెల్లడించారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. బోర్డు వెబ్‌సైట్ ద్వారా అభ్యర్థులు హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చునని తెలిపారు. విద్యార్థులు పాత హాల్ టికెట్ నెంబర్ గానీ, పుట్టిన రోజు వివరాలతో గానీ డౌన్‌లోడ్ చేసుకోవచ్చునని పేర్కొన్నారు. హాల్ టికెట్లపై ప్రిన్సిపల్ సంతకం ఉండాల్సిన అవసరం లేదని వెల్లడించారు. మార్చి ఒకటి నుంచి 20 వరకు ఇంటర్ పరీక్షలు జరగనున్నాయి. మొత్తం 1,559 పరీక్షా కేంద్రాలను బోర్డు ఏర్పాటు చేసింది. ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 10,52,221 మంది హాజరుకానున్నారు.

# ఏసీఏ స్టేడియంలో రెండు ఐపీఎల్ మ్యాచ్‌లు



**అమరావతి :** ఇండియన్ ప్రిమియర్ లీగ్ నిర్వాహకులు విశాఖ క్రికెట్ అభిమానులకు గుడ్‌న్యూస్ చెప్పారు. రెండు మ్యాచ్‌లు విశాఖ నగరంలో నిర్వహిస్తున్నట్లు వెల్లడించడంతో అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. గురువారం ప్రకారం ప్రకటించిన షెడ్యూల్‌లో మార్చి 31, ఏప్రిల్ 3న మ్యాచ్‌లు జరుగుతాయని వెల్లడించారు. పీఎంపాలెంలో ఏసీఏ-వీడీసీఏ అంతర్జాతీయ స్టేడియంలో మార్చి 31న ఢిల్లీ క్యాపిటల్స్ -చెన్నై సూపర్‌కింగ్స్ , ఏప్రిల్ 3న ఢిల్లీ క్యాపిటల్స్- కోల్‌కతా నైట్‌రైడర్స్ జట్లు ఆడనున్నాయని తెలిపారు. గత ఏడాది నవంబరులో భారత్- ఆస్ట్రేలియా టీ-20, ప్రస్తుతం ఇండియా -ఇంగ్లండ్ మధ్య జరుగుతున్న సిరీస్‌లో భాగంగా రెండో టెస్టు విశాఖపట్నంలో ఇటీవలే జరిగింది. వరుసగా ఐపీఎల్ మ్యాచ్‌లు జరుగుతున్నా విశాఖకు చోటు దక్కకపోవడం వల్ల అభిమానులు నిరాశకు గురయ్యారు. నాలుగేళ్ల తరువాత మళ్లీ విశాఖలో ఐపీఎల్ మ్యాచ్‌లు నిర్వహిస్తుండడం పట్ల అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ సీజన్‌లో విశాఖకు రెండు మ్యాచ్‌లు కేటాయించడంతో ఢిల్లీ క్యాపిటల్స్ కోఓనర్స్ కిరణ్‌కుమార్, జిందాల్‌కు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు పి.శరత్‌చంద్రారెడ్డి, ఎస్.ఆర్. గోపీనాథరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# రెచ్చిపోతున్న గొలుసు దొంగలు



**అమరావతి :** జల్సాలకు అలవాటు పడిన కొంత మంది కేటుగాళ్లు.. ఈజీ మనీ కోసం అడ్డ దారులను ఎంచుకుంటున్నారు. దొరికితే దొంగ.. దొరక్కపోతే దొర అన్నట్లు సాగుతుంది వీరి వ్యవహారం. తాజాగా ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఓ వృద్ధురాలి మెడలోని చైన్ లాక్కోని పారిపోయాడు కేటుగాడు. నంద్యాల జిల్లా డోన్ పట్టణానికి సమీపమున గల వెంకటాపురం గ్రామం నుంచి ఒక వృద్ధురాలు డోన్ లో ఉన్న కూతురు ఇంటికి నడుచుకుంటూ వస్తుంది. ఆమెను గమనించిన దుండగులు దోచుకునేందుకు ప్లాన్ చేశాడు. మార్గమధ్యలో గుర్తు తెలియని వ్యక్తి మోటారు బైక్‌పై వస్తూ రోడ్డుపైకి లిఫ్ట్ ఇస్తానని చెప్పి ఎక్కించుకున్నాడు. ఎవరూ లేని సుంకులమ్మ గుడి సమీపంలో ఉన్న వెంచర్లకు తీసికెళ్ళాడు. ఇదే అదునుగా భావించిన మాయగాడు.. మహిళా మెడలో ఉన్న రెండున్నర తులాల బంగారు గొలుసు లాక్కున్నాడు. అంతేకాదు చెవి కమ్మలు కూడా బలవంతంగా లాక్కుంటుండగా వృద్ధురాలు గట్టిగా కేకలు వేసింది. సమీపంలోని రైతులు అక్కడికి చేరుకునేలోగా నిందితుడు బైకుపై ఉడాయించాడు. స్థానికులు సాయంతో బాధితురాలు పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేసింది. దీంతో పట్టణ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. జాతీయ రహదారిపై ఉన్న సీసీ ఫుటేజ్ ఆధారంగా నిందితుడిని గుర్తించి ఆరెస్ట్ చేశారు.

# కారు ప్రమాదంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత మృతి



**హైదరాబాద్:** సికింద్రాబాద్ కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే లాస్య నందిత కన్నుమూశారు. ఓఆర్ఆర్‌పై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఎమ్మెల్యే అక్కడికక్కడే మృతిచెందారు. పటాన్‌చెరూ సమీపంలో ఓఆర్ఆర్‌పై ఆమె ప్రయాణిస్తున్న కారు అదుపుతప్పి రెయిలింగ్‌ను ఢీకొట్టింది. దీంతో తీవ్రంగా గాయపడిన ఆమె ఘటనా స్థలంలోనే మరణించారు. కారు డ్రైవర్‌కు తీవ్రంగా గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. డ్రైవర్‌ను దవాఖానకు తరలించారు. దైవదర్శనానికి వెళ్లివస్తుండగా ప్రమాదం జరిగినట్లు తెలుస్తున్నది. సీనియర్ నేత, ఎమ్మెల్యే సాయన్న మరణంతో ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఆయన కూతురు లాస్య నందితకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కంటోన్మెంట్ సీటు ఇచ్చారు. బీజేపీ అభ్యర్థిపై ఆమె విజయం సాధించిన విషయం తెలిసిందే. ఎమ్మెల్యే లాస్య నందిత ఇటీవల ఓ రోడ్డు ప్రమాదంలో గాయడ్డారు. నల్లగొండలో బీఆర్ఎస్ బహిరంగసభకు హాజరై తిరిగి వస్తుండగా నార్కట్‌పల్లి సమీపంలోని చెర్లపల్లి వద్ద ఆమె ప్రయాణిస్తున్న కారును ఆటో ఢీకొట్టింది. ఇంతలోనే మరో రోడ్డు ప్రమాదంలో ఆమె ప్రాణాలు కోల్పోయారు.

# సిద్ధం సభలోనూ ముఖ్యమంత్రివి అవే అబద్ధాలు



**అమరావతి:** ఒంగోలు సిద్ధం సభలోనూ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి అవే అబద్ధాలు చెప్పారని మాజీమంత్రి, తెలుగుదేశం సీనియర్ నేత సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం నాడు టీడీపీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ... టీడీపీ అధినేత చంద్రబాబు 2 సెంట్ల ఇంటి పట్టాను పేదలకు ఇస్తే... సెంటుకు జగన్‌రెడ్డి కుదించారని మండిపడ్డారు. గృహ నిర్మాణానికి కేంద్ర నిధులకు తోడు రాష్ట్ర నిధుల నుంచి చంద్రబాబు రూ.లక్ష ఇస్తే జగన్ రెడ్డి కేంద్ర నిధులతోనే సరిపెట్టారని అన్నారు. 57 నెలల పాలనలో 14 లక్షల ఎకరాల అసైన్‌మెంట్ భూములను జగన్‌రెడ్డి కబ్జా చేశారని అన్నారు. దళితుల కోసం చంద్రబాబు భూమి కొనుగోలు పథకం పెట్టి 5 వేల ఎకరాలు ఇస్తే, జగన్ ఈ పథకాన్ని రద్దు చేశారని విరుచుకుపడ్డారు. గృహ నిర్మాణానికి చంద్రబాబు 2 సెంట్లు ఇస్తే, దాన్ని సెంటుకు జగన్ కుదించారని అన్నారు. సెంటు పట్టా పేరుతో రూ.7 వేల కోట్లు అవినీతికి జగన్ పాల్పడ్డారని ధ్వజమెత్తారు. చంద్రబాబు 2.60 లక్షల టిడ్కో ఇళ్లు నిర్మిస్తే, వాటిని లబ్ధిదారులకు ఇవ్వకుండా ఇళ్ల పట్టాల పేరుతో మోసం చేస్తున్నారని ఏకిపారేశారు. రాబోయే ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత పేదలకు 2 సెంట్ల ఇంటి పట్టా ఇస్తామని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు.